క్లుప్తంగా

గొర్రెల మందపై వీధి కుక్కల దాడి

- ఐదు గొర్రెలు మృతి

త్రిపురారం : గొర్రెల మందపై వీధి కుక్కలు దాడి చేసిన సంఘటన మండల కేంద్రంలో మంగళవారం చోటుచేసుకుంది. బాధిత గొర్రెల కాపరి తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన కుందారపు లింగయ్య గొర్రెలను సాకుతూ జీవనం సాగిస్తున్నాడు. రోజు మాదిరిగానే గొర్రెలను రాత్రి సమయంలో దొడ్డిలోకి తోలారు. వీధి కుక్కలు రాత్రి సమయంలో గొర్రెల మందపై చేసి గాయపరిచాయి. ఈ దాడిలో ఐదు గొర్రెలు మృతి చెందాయి. మృతిచెందిన గొర్రెల విలువ సుమారు రూ. 60 వేలు ఉంటుందని, గొర్రెలనే నమ్ముకొని జీవిస్తున్న మమ్ముల్ని ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత గొర్రెల కాపరి కోరాడు.

పల్లె నరసింహకు సన్మానం



పల్లె నరసింహను సన్మానిస్తున్న మాదిగ జేఏసీ నాయకులు

కొండమల్లేపల్లి : తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ సలహా మండలి సభ్యుడిగా నియమితుడైన పల్లె నరసింహను మంగళవారం దేవరకొండలో మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా పల్లె నరసింహ మాట్లాడుతూ తన అభివృద్ధిలో సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి. శ్రీరాములు, అంకూరి నర్సింహ, ఎర్ర కృష్ణ జాంభవ్, పొట్ట మురళి, పొట్టిపాక మురళికృష్ణ, జగదీశ్వర్, ఎర్ర యాదగిరి, కొమ్ము ఉదయ్, సైదులు, మహేష్, గోవర్ధన్, ఆదిరాల నగేష్, సత్యనారాయణ, భాస్కర్, గడ్డం శ్రీరాములు, రమేష్, ఎల్లయ్య, వెంకటయ్య, నర్సింహ, రాజేందర్‌రెడ్డి, మేకల రాజశేకర్, కొమ్ము అశోక్, ప్రశాంత్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న రమేశ్‌నాయక్

దేవరకొండ : మండల పరిధిలోని మైనార్టీ గురుకుల బాలుర పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని బీఆర్‌ఎస్ నాయకులు రమావత్ రమేశ్‌నాయక్ అన్నారు. మంగళవారం పాఠశాలను ఆయన సందర్శించి మాట్లాడారు. పాఠశాలలోని వంటగది, డైనింగ్ హాల్, తరగదులను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని కోరారు. గత బీఆర్‌ఎస్ హయాంలో గురుకులాల్లో మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించినట్లు తెలిపారు. గురుకుల పాఠశాలల్లో సమస్యలు తిష్ఠ వేస్తుండడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పాఠశాలలోని ఆర్‌ఓ వాటర్ ప్లాంట్‌కు మరమ్మతులు చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఆయన వెంట బాబ, లాలయ్య, రాములు, గణేష్, రవి, తదితరులున్నారు.

వైశ్య రాజకీయ రణభేరి పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

పెద్దఅడిశర్లపల్లి : హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఆగస్టు 3న నిర్వహించనున్న ఆర్యవైశ్య రాజకీయ రణభేరి ప్రచార పోస్టర్‌ను మంగళవారం ఆ సంఘం మండల అధ్యక్షుడు రామయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైశ్యుల ఆత్మగౌరవం, హక్కుల సాధనకు ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు సముద్రాల శేఖర్, వీరమల్ల పరమేశ్, మంచాల బాబు, ధనంజయ, శ్రీనివాస్, కోటి, శ్రీనివాస్ ఉన్నారు.

ఆలయాల్లో చోరీకి యత్నం

నిడమనూరు: మండలకేంద్రంలోని ప్రధాన రహదారిపై ఉన్న రామాలయం, అయ్యప్పస్వామి ఆలయాల్లో సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగలు చోరీకి యత్నించారు. రామాలయ గ్రిల్స్‌కు ఉన్న తాళం రాకపోవడంతో ఆ గ్రిల్స్‌నే తొలగించి లోనికి వెళ్లి హుండీ తాళం నంబర్లతో ఉంది. దీంతో ఆ హుండీనే పగలగొట్టడానికి ప్రయత్నించారు. అంతేగా ఆలయం పక్కన ఉన్న ఇంటితో కూడా చోరీకి యత్నించారు. వారు ఉపాధికోసం హైదరాబాద్‌కు వెళ్లడంతో పాత దుస్తువులు తప్ప ఆ ఇంటిలో ఏమీ లేవు. అయ్యప్పస్వామి ఆలయంలో ప్రధాన ద్వారం తాళం పగులగొట్టారు. ఆలయ సామగ్రి చిందరవందర చేశారు. పక్కన ఉన్న బెల్టుషాపు తాళం పగులగొట్టి, ఎటువంటి చోరీ చేయలేదు. అయ్యప్ప స్వామి ఆలయంలో ఎటువంటి ఆభరణాలు, పోలేదని ఆలయ చైర్మన్ చార్యులు పేర్కొన్నారు. ఘటన స్థలాలు పరిశీలించి వెళ్లారు.

నిరుపయోగంగా క్రీడా ప్రాంగణాలు

- బోర్డులకే పరిమితం
- అనువుగాని చోట ఏర్పాటు
- వినియోగంలోకి తేవాలంటున్న క్రీడాకారులు

గుర్రంపోడు : గ్రామీణ ప్రాంతాల్లో యువతను క్రీడల్లో పోత్సహించేందుకు ప్రతి గ్రామంలో తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాల నిర్మాణాలు చేపట్టారు. కానీ అవి కేవలం బోర్డులకే పరిమితమయ్యాయి. 2021లో గత ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలకు ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. శారీరకధారుడ్యం, మానసికోల్లాసంకు, క్రీడా నైపుణ్యాలు వెలికితీసేందుకు దోహదపడేలా క్రీడా ప్రాంగణాలు నిర్మించాలి. కాగా క్రీడా ప్రాంగణాలకు స్థలాల ఎంపిక ప్రధాన సమస్యగా మారింది. ఒక ఎకరం స్థలం ఎంపిక చేయాల్సి ఉండగా కనీసం పావు ఎకరం స్థలం కూడ లేక, అనువైన ప్రభుత్వ స్థలాలు దొరకక ఎక్కడపడితే అక్కడ క్రీడా ప్రాంగణాల స్థలాలు ఎంపిక చేవారు. అప్పట్లో పంచాయతీ కార్యదర్శులు రెగ్యులరైజేషన్‌కు అన్ని పథకాలు ప్రారంభం జరిగినట్లు చూపించాల్సి ఉండటంతో హడావుడిగా అనువుగాని చోట్ల స్థలాల ఎంపిక చేసి బోర్డులను పాతించి దులిపేసుకున్నారు. అప్పటి కలెక్టర్ ప్రత్యేక నిధుల నుంచి పరికరాలను కొనుగోలు చేసి సరఫరా చేసిన నాలుగు పరికరాలను మాత్రమే ఏర్పాటుచేశారు. ఆ తర్వాత ఉపాధిహామీ నిధులు రూ.87వేల అంచనాతో పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకొని రావల్సి ఉండగా వీటిపై దృష్టి సారించకపోవడంతో అంతటితో నిలిచిపోయాయి. సరఫరా చేసిన వాటిలో వాలీబాల్, హై జంప్, లాంగ్ జంప్, పుష్‌బాల్ పరికరాలు అరకొరగానే ఏర్పాటు చేశారు. క్రికెట్ కిట్లు , టీ షర్టులు సరఫరా జరిగినా అవి మచ్చుకు కూడ కనిపించడం లేదు.



పిట్టలగూడెంలో పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన క్రీడాప్రాంగణ బోర్డు

స్థలాల కొరతే ప్రధాన సమస్య

క్రీడా ప్రాంగణాలకు కనీసం ఎకరం స్థలంలో క్రీడా ప్రాంగణాలు నిర్మించాలని ప్రతిపాదించారు. కానీ గ్రామాల్లో స్థలం కొరతతో పది గుంటలు కూడా లేని చోట్ల ఏర్పాటుచేశారు. ప్రాంగణాల వ్యయాన్ని ఉపాధిహామీ నిధుల నుంచి కేటాయించాల్సి ఉండగా పరికరాలు నాణ్యత లేకపోవడం, స్థలాల ఎంపిక సక్రమంగా లేక ఉపాధి నిధులను వీటికి మంజూరు చేయలేదు. దీంతో మండలంలో 37గ్రామ పంచాయతీలకుగాను అన్ని చోట్ల క్రీడా ప్రాంగణాల బోర్డులు ఏర్పాటు చేసినా గుర్రంపోడు, కాల్వపల్లి గ్రామాల్లో మాత్రమే ఉపాధి నిధులను ఒక్కోటి 50 వేల వరకు ఖర్చు చేసి పూర్తిగా వినియోగంలోకికి తెచ్చారు.కొన్ని గ్రామాల్లో గ్రామానికి దూరంగా క్రీడా ప్రాంగణాల స్థలాలను ఎంపిక చేశారు.

వినియోగంలోకి తేవాలి



క్రీడా ప్రాంగణాల్లో సరైన ఏర్పాట్లు లేవు. అరకొర పరికరాలతో నిరుపయోగంగా ఉన్నాయి. ఎస్ఐ, కానిస్టేబుల్ లాంటి ఉద్యోగాలకు పోటీ పడేవారికి ఉపయోగపడేలా క్రీడా పరికరాలు లేవు. అధికారులు సరిపడా నిధులు కేటాయించి పూర్తిస్థాయిలో క్రీడా ప్రాంగణాలను వినియోగంలోకి తేవాలి. గ్రామీణ క్రీడాకారుల నైపుణ్యాలను వెలికి తీసేలా క్రీడా ప్రాంగణాలు ఉండాలి.

– తేలుకుంట్ల రవికుమార్, కొప్పోలు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



మహిళా కూలీలతో కలిసి వరి నాట్లు వేస్తున్న మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



రేషన్‌కార్డులను పంపిణీ చేస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, సబ్ కలెక్టర్

మిర్యాలగూడ : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడంతో పాటు అనర్హులకు పథకాలు అందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిలు అన్నారు. మంగళవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో రేషన్ కార్డులను ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ తో కలిసి వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అనంతరం కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ చైతన్యవంతమైన నల్లగొండ జిల్లాలో సంక్షేమ పథకాల అమలులో కూడా అదే చైతన్యం చూపించాలని సూచించారు. రేషన్‌కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని తెలిపారు. త్వరలోనే కొత్త రేషన్ షాపులను మంజూరు చేయిస్తామని తెలిపారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ పదేళ్ల కాలంలో బీఆర్‌ఎస్‌ప్రభుత్వం ఒక్క రేషన్‌కార్డు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 18నెలల కాలంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ్‌అమిత్, డీఎస్‌ఓ వెంకటేశ్వర్లు, సివిల్ సప్లయ్ డీఎం నాగేశ్వర్‌రావు, తహసీల్దార్ సురేష్‌కుమార్, ఎంపీడీఓ శేషగిరిశర్మ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, దామరచర్ల ఏఈఓ రుషేంద్రమణి తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్రంలోని రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని తక్కెళ్లపాడు గ్రామంలో రైతులతో కలిసి ట్రాక్టర్‌తో దమ్ము చేసి మహిళలతో కలిసి నాట్లు వేశారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేసి మాట్లాడారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలను అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ-పాస్ యంత్రాల వినియోగం తప్పనిసరి

పెద్దవూర : ప్రతి ఎరువుల దుకాణదారులు ఈ-పాస్ యంత్రాన్ని తప్పనిసరిగా వినియోగించి అందులో క్రయ విక్రయాలను నమోదు చేయాలని మండల తహసీల్దార శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఆయన మండల వ్యవసాయ అధికారి పి.సందీప్‌కుమార్‌తో కలిసి మండల కేంద్రంలో ఫర్టిలైజర్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లోని స్టాక్ రిజిస్టర్లు, ఈ-పాస్ యంత్రాల పనితీరు, స్టాక్ నిల్వలను పరిశీలించి మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆధార్ కార్డు తీసుకువచ్చిన రైతులకే ఈ-పాస్ యంత్రాల ద్వారా కాంప్లెక్స్ ఎరువులను విక్రయించాలని, ఈపాస్ యంత్రంలో నమోదైన స్టాక్ వివరాలు, దుకాణంలో నిల్వ ఉన్న సరుకుకు సరిపోవాలని సూచించారు. స్టాక్ వివరాలను, విత్తనాల రేట్లను నోటీసు బోర్డుపై రాసి ఉంచాలన్నారు. దుకాణాల్లో కాలం చెల్లిన క్రిమిసంహారక మందులు, కాంప్లెక్స్ ఎరువులు ఏమైనా ఉన్నాయా అని పరిశీలించారు. ఆయన వెంట ఆర్ఐ దండ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



ఫర్టిలైజర్ దుకాణంలో రికార్డులను తనిఖీ చేస్తున్న తహసీల్దార్ శ్రీనివాసరావు

ఎమ్మార్పీకే ఎరువులు విక్రయించాలి

మాడుగులపల్లి : ఎరువులను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయా శాఖల అధికారులతో సమావేశం నిర్వహించా వర్షాకాలంలో ప్రజలకు సంభవించే సీజనల్ వ్యాధులు, పారిశుద్ధ్య చర్యలు తీసుకోవాలని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరతగతి పూర్తిచేయాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని పలు ఎరువుల షాపులను తనిఖీ చేసి రికార్డులను, స్టాక్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల దుకాణదారులు ధరల పట్టికను షాపులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పావని, ఎంపీడీఓ సంగీత, ఏఓ శివరామ్‌కుమార్, మెడికల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రాథమిక దశలోనే జబ్బులు గుర్తించాలి

మిర్యాలగూడ : ప్రాథమిక దశలోనే జబ్బులను గుర్తించి వైద్యం చేయించుకున్నట్లయితే ప్రాణాలకు ప్రమాదం ఉండదని మలక్‌పేట యశోద ఆస్పత్రి కన్సల్టెంట్, న్యూరో సర్జన్ శ్రీనివాస్ బొట్ల అన్నారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధానంగా వెన్నుపూస మెదడకు సంబంధించిన సమస్యలు ఏర్పడినప్పుడు వెంటనే సంబంధిత వైద్యులను సంప్రదిస్తే మంచి ఫలితం ఉంటుందన్నారు. హెల్త్ ఇన్సూరెన్స్ ద్వారా ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందుతుందన్నారు. కార్యక్రమంలో యశోద ఆస్పత్రి డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్ చిదు, వాసు కిరణ్‌రెడ్డిలు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న న్యూరో సర్జన్ శ్రీనివాస్ బొట్ల

డిజిటల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ టౌన్ : పోస్టాఫీసుల్లో అందిస్తున్న డిజిటల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ హెడ్ పోస్టుమాస్టర్ బి ప్రతాప్‌సింగ్, అసిస్టెంట్ సూపరిండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్ రంజిత్ చౌదరి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఖమ్మం రోడ్డులోని ప్రధాన పోస్టాఫీసులో కేంద్రం ప్రవేశపెట్టిన డిజిటల్ సేవలు(2.0)ను ప్రారంభించి మాట్లాడారు. ఈ పథకం ద్వారా పోస్టాఫీసు సేవలు మరింత వేగవంతంగా, ఆధునీకరణంగా మారుతున్నాయన్నారు. నూతనంగా అభివృద్ధి చేసిన ఐటీ వసతులతో కూడిన కౌంటర్లు ఈ పోస్టాఫీసులో ప్రారంభించినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం డిజిటల్ సేవలను పటిష్ఠ పరిచేందుకు ఐటీ 2.0ను తీసుకొచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సిస్టమ్ అడ్మిన్ మహేశ్, ఉమాశంకర్, రవి, గోపినాయక్, ఎండీ సిరాజుద్దీన్, పోస్టాఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పోస్టాఫీసులో డిజిటల్ సేవలను ప్రారంభిస్తున్న హెడ్ పోస్టుమాస్టర్ ప్రతాప్‌సింగ్

దాశరథి జీవితం యువతకు ఆదర్శం



మిర్యాలగూడ : దాశరథి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



మిర్యాలగూడ టౌన్ : గ్రంథాలయంలో..



హాలియాలో..

హాలియా : మహాకవి దాశరథి కృష్ణమాచార్య జీవితం నేటి యువతకు ఆదర్శమని పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మందా సైదులురావు గౌతమ్ అన్నారు. మంగళవారం హాలియా పట్టణంలోని కవి దాశరథి కృష్ణమాచార్య 101వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాకవి దాశరథి కృష్ణమాచార్య చిత్ర పటానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కందుల మధన్ రెడ్డి, కందుల నారాయణరెడ్డి, నీలా ప్రభాకర్, రమావత్ చెన్నా నాయక్, రమావత్ కళ్యాణ్ నాయక్, గురజాల రాకేష్, ఇరిగి సోమేష్, సత్తయ్య ఉన్నారు.

చైతన్య అగ్నిధార దాశరథి కృష్ణమాచార్య

మిర్యాలగూడ టౌన్ : చైతన్య అగ్నిధార మహాకవి దాశరథి కృష్ణమాచార్య అని తెలంగాణ వికాస వేదిక రాష్ట్ర కన్వీనర్ కస్తూరి ప్రభాకర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని మేరెడ్డి రామచంద్రారెడ్డి స్మారక గ్రంథాలయంలో తెలంగాణ విద్యా వికాస వేదిక ఆధ్వర్యంలో మహాకవి దాశరథి కృష్ణమాచార్య 101వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి శ్యాంసుందర్, అసిస్టెంటు అధికారి సుధాకర్, విద్యార్థులు సునిల్, రవి, చంటి, వెంకటేశ్వర్లు, కవిత, అనిత, మమత, నాగలక్ష్మి, పార్వతి, దివ్య, సుమలత పాల్గొన్నారు.

మిర్యాలగూడ : కవి దాశరథి కృష్ణమాచార్యులు జయంతిని మండలంలోని జప్తివీరప్పగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు గుడిపాటి కోటయ్య దాశరథి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. తెలంగాణ ప్రాంత ప్రజల దోపిడీకి, అణచివేతకు, పీడనకు వ్యతిరేకంగా నిజాం నిరంకుశత్వంపై కలమెత్తిన గొప్ప కవి దాశరథి కృష్ణమాచార్యులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో దామోదర్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, మాదవి, శ్రీనివాస్‌రెడ్డి, జలరాం, చంద్రకళ, రవికుమార్, రేణుక తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లిలో ‘జీకే సినీ ప్లెక్స్’

కొండమల్లేపల్లి : స్థానిక సాగర్‌రోడ్డులో విష్ణు కాంప్లెక్స్‌లో జీకే సినీ ప్లెక్స్ థియేటర్‌ను ఏర్పాటు చేశారు. మంగళవారం ఆ థియేటర్‌ను శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి, ఎమ్మెల్యే బాలునాయక్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండమల్లేపల్లి నాలుగు రోడ్ల కూడలి కావడంతో వేగంగా అభివృద్ధి చెందుతుందని, భవిష్యత్‌లో మంచి వ్యాపార కేంద్రంగా ఎదుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, ఎంఏ.సిరాజ్‌ఖాన్, కైసర్‌ఖాన్, థియేటర్ ప్రొపెటర్ నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సినిమా థియేటర్‌ను ప్రారంభిస్తున్న మండలి చైర్మన్ గుత్తా, మాజీ మంత్రి జానారెడ్డి, ఎమ్మెల్యే బాలునాయక్

తెలంగాణ నీటి వాటాను కాపాడుకుందాం

మిర్యాలగూడ : గోదావరి నదిలో తెలంగాణ నీటి వాటాను కాపాడుకుందామని బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి ఎండి.షోయబ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని కేఎల్ఎన్ జూనియర్ కళాశాల, సినాప్సీ కళాశాలలో బీఆర్‌ఎస్‌వీ ఆధ్వర్యంలో బనకచర్ల ప్రాజెక్టు, ఏపీ ప్రభుత్వం అక్రమ నీటి దోపిడీపై విద్యార్థులకు ఆయన అవగాహన కల్పించి మాట్లాడారు. ఏపీ సీఎం చంద్రబాబు గోదావరి నుంచి 200 టీఎంసీలను అక్రమంగా తరలించే కుట్రలు చేస్తున్నారని, ఇంత పెద్ద కుట్ర జరుగుతున్నా సీఎం రేవంతరెడ్డి కుట్రలను తిప్పికొట్టకుండా కుట్ర కోణానికి సహకరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో శివనాయక్, చిన్నాల అంజియాదవ్, మహేష్‌గౌడ్, అభినాయక్, సురేష్‌యాదవ్, మహేష్‌నాయక్, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

కొండమల్లేపల్లి : పట్టణ కేంద్రంలోని పాత శివాలయం సమీపంలో మంగళవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ యంఎ సిరాజ్‌ఖాన్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే బాలునాయక్ సహకారంతో ఎస్‌డీఏఫ్ , ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు క్రింద సుమారుగా రూ.కోటీ 20లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్‌మాట్లాడుతూ ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాలలో రోడ్ల నిర్మాణం చేపట్టలేదని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో కోట్ల జగదీష్, నజీర్ మౌలానా, యండీ ముజీబ్, మల్లేష్ యాదవ్, ఎల్లయ్య, రమేష్ యాదవ్ పాల్గొన్నారు.

హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించాలని వినతి

మిర్యాలగూడ అర్బన్ : జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లలో మౌలిక సౌకర్యాలను మెరుగుపర్చాలని కోరుతూ డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవినాయక్ సోమవారం జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ శత్రునాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవినాయక్ మాట్లాడుతూ గిరిజన హాస్టళ్లలో విద్యార్థులకు మౌలిక సౌకర్యాలు లేవని దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతూ విద్యను అభ్యసించాల్సి వస్తుందన్నారు. నాణ్యమైన ఆహారం అందడంలేదని, గదుల్లో వర్షాలకు గోడలు తడిచిపోతున్నాయన్నారు. కనీసం విద్యార్థులు తాగేందుకు సురక్షితమైన తాగునీరు అందడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టళ్లతో పాటు ఆశ్రమ పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు కావస్తున్న నేపథ్యంలో సంబధిత అధికారులను ఆదేశించి హాస్టళ్లలో మౌలిక సదుపాయాలను మెరుగుపర్చేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

పాఠశాలలో గోరింటాకు వేడుక



గోరింటాకు వేడుకలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

పెద్దవూర : మండలంలోని పొట్టివానితండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఆషాఢ మాసం సందర్భంగా గోరింటాకు మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరికొకరు గోరింటాకును పంచుకుని చేతులకు పెట్టుకున్నారు. గోరింటాకు విశిష్టతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఇరుమాది పాపిరెడ్డి, ఉపాధ్యాయులు గంగమ్మ పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



మూడో వార్డులో పర్యటిస్తున్న మున్సిపల్ కమిషనర్, అధికారులు

దేవరకొండ : భారీ వర్షాల నేపథ్యంలో పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దేవరకొండ మున్సిపల్ కమిషనర్ వై.సుదర్శన్ అన్నారు. మంగళవారం పట్టణంలోని పలు కాలనీలలో ఆయన మున్సిపల్ అధికారులు, సిబ్బందితో కలిసి పర్యటించారు. వర్షపు నీరు కాలనీల్లో నిలువ ఉండకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి ఎలాంటి నష్టం వాటిల్లకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఆయా కాలనీల్లో ఇప్పటికే శిథిలావస్థకు చేరిన భవనాలను, ఇళ్లను గుర్తించి యజమానులకు నోటీసులు సైతం జారీ చేసినట్లు తెలిపారు. పట్టణంలో పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పట్టణ ప్రజలు సైతం మున్సిపల్ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు. ఆయన వెంట ఏఈ రాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురిగి శంకర్, టీపీఓ వర్షిత, పర్యావరణ ఇంజనీర్ సక్రునాయక్, రవి, తదితరులున్నారు.

రూ.2.75కోట్లతో రోడ్డు విస్తరణ పనులు

చందంపేట : నేరెడుగొమ్ము మండలంలోని పెద్దమునిగల్ గ్రామంలో రూ.2.75కోట్ల వ్యయంతో రోడ్డు విస్తరణ పనులు మంగళవారం ప్రారంభమయిు. నాలుగు లైన్ల సీసీ రోడ్డు నిర్మాణ పనులతో పాటు సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ పనులు చేపట్టారు. పెద్దమునిగల్‌లో తుల్జా భవాని జాతర సందర్భంగా ఈ ప్రాంతానికి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుంటారు. భక్తుల సౌకర్యార్థం, గ్రామస్తుల విన్నపం మేరకు సీసీ రోడ్డు నిర్మాణంతో పాటు సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు పనులు చేపడుతున్నారు. దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ ప్రత్యేక చొరవ తీసుకోవడం ఈ మేరకు పనులు మొదలైనట్లు మండల కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ కోతి యుగేందర్‌రెడ్డి పేర్కొన్నారు.



పెద్దమునిగల్‌లో ప్రారంభమైన రోడ్డు విస్తరణ పనులు

వైద్యశిబిరాల ఏర్పాటు అభినందనీయం



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న లింగారెడ్డి

పెద్దవూర : మారుమూల గిరిజన తండాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం మండలంలోని ముత్యాలమ్మతండాలో హాలియా తులసీ ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్యశిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. వర్షాకాలం దృష్ట్యా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వ ఉండకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ సందర్భంగా ఉచితంగా బీపీ, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, నరేష్‌నాయక్, వైద్యులు సురేష్‌నాయక్, సంతోష్‌రెడ్డి, బద్రి, సంస్కృతి, రాఘవేంద్ర పాల్గొన్నారు.

విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయాలి

దేవరకొండ : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం తలపెట్టిన విద్యాసంస్థల బంద్‌ను జయప్రదంచేయాలని ఏఐఎస్‌ఫ్ జిల్లా అధ్యక్షుడు వలమల్ల ఆంజనేయులు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బుడిగ వెంకటేష్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సమావేశంలో శివకుమార్, ఇద్దిరాములు, రాకేష్, భాను, స్టాలిన్, సాంబ, తదితరులున్నారు.